క్లుప్తంగా

కాంగ్రెస్ సీనియర్ నాయకుడి మృతికి సంతాపం



నివాళులర్పిస్తున్న టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి తూముల భుజంగరావు, తదితరులు

పెన్‌పహాడ్ : మండల పరిధిలోని సింగారెడ్డిపాలెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు పేర్ల గాలయ్య(81) అనారోగ్యంతో బాధపడుతూ గురువారం మృతి చెందాడు. దీంతో అతడి మృతదేహాన్ని మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్, టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి తూముల భుజంగరావు సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఖమ్మంపాటి నాగరాజు, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో ఎద్దు మృతి

నాగారం : విద్యుదాఘాతంతో ఎద్దు మృతి చెందిన సంఘటన వర్ధమానుకోటలో గురువారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన ప్రకారం.. వర్ధమానుకోటలో సంగు లచ్చయ్యకు చెందిన ఎద్దు గ్రామ శివారులోని ఎర్రగడ్డ వద్ద మేత మేస్తున్న క్రమంలో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌కు తగిలింది. దీంతో విద్యుదాఘాతానికి గురై అక్కడికక్కడే మృతి చెందింది. ఈ ఎద్దు విలువ సుమారు రూ.80వేల విలువ ఉంటుందని బాధిత రైతు వాపోయాడు. ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలని కోరాడు.

రెండు గొర్రెలు మృతి

పెన్‌పహాడ్ : మండల పరిధిలోని మేగ్యాతండాలో విద్యుదాఘాతానికి గురై రెండు గొర్రెలు మృతి చెందాయి. స్థానికులు తెలిపిన ప్రకారం.. మేగ్యాతండాలో మాలోతు శ్రీనివాస్‌కు చెందిన రెండు గొర్రెలు గురువారం మేత కోసం వెళ్లగా కరెంట్ తీగలు తగిలి విద్యుదాఘాతంతో మృతి చెందాయి. గొర్రెల విలువ రూ.35వేలు ఉంటుందని బాధితుడు తెలిపారు.

వాహనం ఢీకొని మూడు గేదెలు..

అర్వపల్లి : సూర్యాపేట–జనగామ, నకిరేకల్–తానంచర్ల రెండు జాతీయ రహదారులపై గురువారం గుర్తు తెలియని వాహనాలు ఢీకొని మూడు గేదెలు మృతి చెందాయి. ఈ ప్రమాదాల్లో మండల పరిధిలోని గోపాల్‌రెడ్డినగర్ సమీపంలో ఒకగేదె, జాజిరెడ్డిగూడెం శివారులో హైవేపై రెండు గేదెలు చనిపోయాయి. వీటి విలువ రూ.1లక్షకుపైగా ఉంటుందని రైతులు తెలిపారు. ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

మురుగు కాల్వల్లో పూడికతీత



మహ్మదాపురంలో పూడిక తీసిన డ్రెయినేజీ

సాక్షి ఎఫెక్ట్..

పెన్‌పహాడ్ : పంచాయతీ పాలన అస్తవ్యస్తం అనే శీర్షికతో గురువారం సాక్షిలో ప్రచురించిన కథనానికి అధికారులు స్పందించారు. మండల పరిధిలో ని మహ్మదాపురం గ్రామంలో మురుగు కాల్వ ల్లోని పూడికను తొలగించారు. దీంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

బీఆర్‌ఎస్ అభ్యర్థి రాకేష్‌రెడ్డిని గెలిపించాలి

తుంగతుర్తి : ఈ నెల 27న జరిగే ఖమ్మం–నల్లగొండ–వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్‌ఎస్ అభ్యర్థి ఏనుగుల రాకేష్‌రెడ్డిని గెలిపించాలని బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య అన్నారు. గురువారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. అబద్ధాలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అన్నివర్గాల ప్రజలను మోసం చేసిందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఏ ఒక్క హామీని అమలు చేయలేదన్నారు. ఈ నెల 19న తిరుమలగిరిలో జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశాన్ని జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో బీఆర్‌ఎస్ నాయులు గుండగాని రాములుగౌడ్, ఎస్ఏ ర జాక్, విష్ణువర్ధన్‌రెడ్డి, గుడిపాటి వీరయ్య, కడారి దాసు, శ్రీనివాస్, మల్లేష్, వెంకన్న, వెంకటనర్సు తదితరులు పాల్గొన్నారు.

కృష్ణమూర్తికి నివాళి



నివాళులర్పిస్తున్న నాయకులు

అర్వపల్లి : జాజిరెడ్డిగూడెం వాసి, బీఆర్‌ఎస్ జిల్లా నాయకుడు మొరిశెట్టి ఉపేందర్ తండ్రి కృష్ణమూర్తి ఇటీవల అనారోగ్యంతో మృతిచెందారు. దీంతో గురువారం పలువురు నాయకులు కృష్ణమూర్తి చిత్రపటానికి నివాళులర్పించారు. మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించారు. పరామర్శించిన వారిలో కాపా వెంకటేశ్వర్‌రావు, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్లు అనిరెడ్డి శేఖర్‌రెడ్డి, కొప్పుల సోమిరెడ్డి, ఉప్పు సత్యానారాయణ, సామంతపురి మురళి, కోమటి సోమయ్య తదితరులు ఉన్నారు.

ధాన్యం కొనుగోళ్లు పూర్తయ్యేదెప్పుడో..

- జాజిరెడ్డిగూడెం మండలంలో 20 కేంద్రాలకు 14 కేంద్రాల్లో పూర్తి
- ఇంకా కొనుగోలు చేయాల్సిన ధాన్యం సుమారు 7,600 క్వింటాళ్లు
- మూడు రోజుల్లో పూర్తి చేస్తామంటున్న అధికారులు



కొమ్మాలలోని ధాన్యం కొనుగోలు కేంద్రంలో లారీ లోడ్ చేస్తున్న హమాలీలు

అర్వపల్లి : యాసంగి సీజన్‌కుగాను మండలంలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ ఇంకా కొనసాగుతోంది. మరో మూడు రోజుల్లో కొనుగోళ్లను పూర్తి చేస్తామని అధికారులు చెబుతున్నారు. అయితే వాతావరణంలో మార్పులతో వర్షాలకు రైతులు ఆందోళన చెందుతున్నారు. ముఖ్యంగా ఆలస్యంగా వరిసాగు చేసిన రైతుల ధాన్యం రావడంతో ధాన్యం కొనుగోళ్లు ఇంకా జరుగుతున్నాయి. జాజిరెడ్డిగూడెం మండలంలో ఈ సీజన్‌లో సెర్ప్ ఆధ్వర్యంలో 16, పీఏసీఎస్ ఆధ్వర్యంలో 2, రైతు సంఘాల ఆధ్వర్యంలో 2 చొప్పున మొత్తం 20 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి ధాన్యాన్ని కొనుగోలు చేస్తున్నారు.

ఇప్పటివరకు 2.50లక్షల క్వింటాళ్ల కొనుగోలు..

జాజిరెడ్డిగూడెం మండలంలో ఈ యాసింగి సీజన్ నందు ఇప్పటి వరకు 20ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా సుమారు 2.50లక్షల క్వింటాళ్ల ధాన్యాన్ని కొనుగోలు చేశారు. కాగా 20 కేంద్రాలకు గాను 14 కేంద్రాల్లో ధాన్యం కొనుగోళ్లు పూర్తయ్యాయి. మండల పరిధిలోని కొమ్మాల, కోడూరు, లోయపల్లి, అడివెంల, సూర్యనాయక్‌తండాలలోని 6 కేంద్రాల్లో ధాన్యం కొనుగోళ్లు ఇంకా కొనసాగున్నాయి. ఈ కేంద్రాల్లో సుమారు 7,500 క్వింటాళ్లకు పైగానే ధాన్యం రాశులు ఉన్నాయి. అయితే రైతుల సీరియల్ ప్రకారం ఆయా కేంద్రాల్లో కొనుగోళ్లు చేపడుతున్నారు. రైతులు ఆలస్యంగా ధాన్యాన్ని కేంద్రాలకు తేవడంతో కొనుగోళ్ల ప్రక్రియ ఆలస్యమవుతోందని నిర్వాహకులు తెలుపుతున్నారు. ఇదిలా ఉంటే వాతావరణశాఖ వర్షాలు పడతాయని ప్రకటించడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. వర్షం పడినా ధాన్యం తడవకుండా అధికారులు తగు ఏర్పాట్లు చేస్తున్నారు. వెంటనే కొనుగోళ్ల ప్రక్రియను పూర్తి చేయాలని అన్నదాతలు కోరుతున్నారు.

ఇంకా సీరియల్ రాలేదు



600 బస్తాల ధాన్యాన్ని కొనుగోలు కేంద్రంలో పోసి ఉంచాను. అయితే రైతుల సీరియల్ ప్రకారం కొనుగోలు చేస్తున్నారు. ఆలస్యంగా ధాన్యం తేవడంతో ఇంకా సీరియల్ రాలేదు. వర్షం పడుతుందేమో అని ఆందోళన కలుగుతోంది. సీరియల్ వచ్చేందుకు ఒకటి, రెండు రోజులు పట్టేలా ఉంది.

– దుబ్బాక శేఖర్, రైతు, కొమ్మాల

మూడు రోజుల్లో పూర్తి చేస్తాం



మండలంలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ చివరి దశకు చేరింది. అయితే ఆలస్యంగా వరిసాగు చేసిన రైతులు ధాన్యాన్ని కేంద్రాలకు ఇప్పుడు తెస్తున్నారు. దీంతో కొనుగోళ్లు ఇంకా సాగుతున్నాయి. మూడు రోజుల్లో ధాన్యం కొనుగోళ్లు పూర్తి చేస్తాం. ప్రస్తుతం 6 కేంద్రాల్లో కొనుగోళ్లు నడుస్తున్నాయి.

– వలిశెట్టి మల్లేష్, ఏపీఎం

గుడిసెలను తొలగించడం అన్యాయం



అధికారులు తొలగించిన గుడిసెలు

సూర్యాపేట : ప్రభుత్వ భూమిలో పేదలు వేసుకున్న గుడిసెలను అధికారులు తొలగించడం అన్యాయమని బాధితులు వాపోయారు. గురువారం సంబంధిత బాధితులు విలేకరులతో మాట్లాడారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలోని 20వ వార్డు జమ్మిగడ్డ పుల్లారెడ్డి చెరువు శిఖం భూమిలో గత కొన్నేళ్లుగా ఇళ్ల కోసం పోరాటం చేస్తున్నట్లు తెలిపారు. డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు ఇస్తామని చెప్పి గత ప్రభుత్వం పట్టించుకోలేదని వారు ఆరోపించారు. ఊరికి వెళ్లింది చూసి అధికారులు గుడిసెలను తొలగించారని పేర్కొన్నారు. కూలీనాలి చేసుకొని బతుకులు గడుపుతున్న బైండ్ల కులస్తులు వేల డబ్బులతో పుల్లారెడ్డి చెరువు శిఖం భూమిలో నిర్మించుకున్న గుడిసెలను చెప్పకుండా నేలమట్టం చేయడం అన్యాయమని ఆవేదన వ్యక్తం చేశారు. మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డిని కలిసి తమ సమస్యను తెలిపినట్లు పేర్కొన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి పేదలు వేసుకునే గుడిసెలకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బాధితులు రవి, నాగరాజు, శివ, వెంకన్న, జనార్దన్, రాము, అఖిల్, కీర్తి, జ్యోతి, విజయలక్ష్మి, నాగమణి, చంద్రకళ పాల్గొన్నారు.

మారోజు వీరన్నకు ఘన నివాళి



తిరుమలగిరిలో నివాళులర్పిస్తున్న నాయకులు



అర్వపల్లిలో..

తిరుమలగిరి : మారోజు వీరన్న 25వ వర్ధంతిని ప్రజా సంఘాల ఆధ్వర్యంలో గురువారం తిరుమలగిరిలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మారోజు వీరన్న చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడాలని, తెలంగాణలో సబ్బండ వర్గాలకు సామాజిక న్యాయం జరగాలని పోరాడిన వ్యక్తి వీరన్న అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మారోజు వీరన్న అధ్యయన వేదిక కన్వీనర్ పత్తెపురం విజయ్, కొత్తగట్టు మల్లయ్య, ఏపూరి సోమన్న, కందుకూరి సోమయ్య, రాంప్రభు, తిరుపతి, సైదులు, కిరణ్, విప్లవ్‌కుమార్, శ్యాం యాదవ్, సోమేష్, రాజ్‌కుమార్, సందీప్, రమేష్, రెహమాన్ అలీ పాల్గొన్నారు.

అర్వపల్లి : మారోజు వీరన్న వర్ధంతిని గురువారం అర్వపల్లిలో నిర్వహించారు. ఈ సందర్భంగా వీరన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఇండియా సంయుక్త రాష్ట్రాల కమ్యూనిస్టు పార్టీ(రెవల్యూషన్ ఆఫ్ మారోజు) ఆర్గనైజింగ్ కార్యదర్శి చామకూరి నర్సయ్య, పూలే, అంబేద్కర్ ఆశయ సాధన సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు ఈదురు వీరపాపయ్య, సామాజిక తెలంగాణ మహాసభ జిల్లా నాయకుడు దడిపల్లి వెంకట్, విజయ్, సోమనర్సయ్య, వీరన్న, రామచంద్రు, లక్ష్మణ్ నాయక్, నాగయ్య, మారయ్య పాల్గొన్నారు.

ఉపాధిహామీ పనుల పరిశీలన



అడివెంలలో కూలీలతో మాట్లాడుతున్న ఏపీఓ ఉపేందర్

అర్వపల్లి : మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం పనులను కూలీలు సద్వినియోగం చేసుకోవాలని ఆ పథకం మండల ఏపీఓ చిలుక ఉపేందర్ కోరారు. మండల పరిధిలోని అడివెంల గ్రామంలో ఉపాధిహామీ పథకంలో జరుగుతున్న చెరువు పూడికతీత పనులను గురువారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా కూలీలతో మాట్లాడారు. కొలతల ప్రకారం పనులు చేస్తే రోజుకు రూ.300 వేతనం వస్తుందని చెప్పారు. వడదెబ్బకు గురికాకుండా కూలీలు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఈసీ నగేష్, ఫీల్డ్ అసిస్టెంట్ చెరుకు గంగ, మేట్లు, కూలీలు పాల్గొన్నారు.

‘మల్లన్నకు ఓటమి తప్పదు’

సూర్యాపేటటౌన్ : పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలో తీన్మార్ మల్లన్నకు ఓటమి ఖాయమని ఓయూ విద్యార్థి జేఏసీ నేత, తెలంగాణ స్టూడెంట్స్ పరిషత్ రాష్ట్ర అధ్యక్షుడు బారి అశోక్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే అతడి నోరెందుకో మూగబోయిందని, జీఓ–46 బాధితులను కాంగ్రెస్ పార్టీ మోసం చేస్తుంటే ప్రశ్నించడకుండా ఉండటం ఏమిటని పేర్కొన్నారు. ఈ ఎమ్మెల్సీ ఎన్నికల్లో మల్లన్నను కచ్చితంగా ఓడించి తీరుతామని తెలిపారు.

రైతులను ఆదుకోవడంలో ప్రభుత్వం విఫలం



మద్దిరాలలో మాట్లాడుతున్న రజాక్

మద్దిరాల : రైతులను ఆదుకోవడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు ఎస్ఏ.రజాక్ అన్నారు. గురువారం బీఆర్‌ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఏ రకం ధాన్యానికైనా క్వింటాల్‌కు రూ.500 బోనస్ ఇస్తామని చెప్పి నేడు సన్నాలకే ఇస్తామనడం ఏమిటని ప్రశ్నించారు. రైతులకు ఎలాంటి షరతులు లేకుండా పెట్టుబడి సహాయం ఎకరానికి రూ.15వేలు అందజేయాలని అన్నారు. ఈ నెల 19న తిరుమలగిరిలో జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశానికి బీఆర్‌ఎస్ నాయకులు అత్యధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ఎంపీపీ బెజ్జంకి శ్రీరాంరెడ్డి, మాజీ సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు కుందూరు విష్ణువర్ధన్‌రెడ్డి, వడ్డాణం మధుసూదన్, దామెర్ల వెంకన్న, లావుడ్యా వెంకన్న, సూరారపు రాజు, మల్లారెడ్డి, తిర్మల్‌రావు, రేసు వెంకన్న, బద్దం అమృతరెడ్డి, ఉమామహేశ్వర్, నర్సయ్య, శ్రీను, వేణు, ఉపేందర్, నాగరాజు, గిరి, లింగరాజు పాల్గొన్నారు.

ప్రతి ధాన్యానికి బోనస్ ఇవ్వాలి

తుంగతుర్తి : రైతులు పండించిన ప్రతి ధాన్యానికి బోనస్ ఇవ్వాలని రైతు సమన్వయ సమితి జిల్లా మాజీ కోఆర్డినేటర్ ఎస్ఏ.రజాక్ డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలోని బీఆర్‌ఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. సన్న వడ్లకే రూ.500 బోనస్ ఇస్తామని చెప్పడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ఈ సమావేశంలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య, విష్ణువర్ధన్‌రెడ్డి, గుండగాని రాములుగౌడ్, శ్రీనివాస్, సురేష్, వీరయ్య, రాములు, వెంకన్న, దేవదాసు తదితరులు పాల్గొన్నారు.

పరిశుభ్రత పాటిద్దాం.. దోమలను నిర్మూలిద్దాం



తిరుమలగిరిలో ర్యాలీ నిర్వహిస్తున్న వైద్యసిబ్బంది



అర్వపల్లిలో వైద్యసిబ్బంది ర్యాలీ

సూర్యాపేట : పరిశుభ్రత పాటించి దోమల్ని నిర్మూలిద్దామని ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ వైద్యాధికారి సుష్మ అన్నారు. గురువారం జాతీయ డెంగీ నివారణ దినోత్సవం సందర్భంగా కేసారం గ్రామంలో ర్యాలీ నిర్వహించి మాట్లాడారు. పాత కూలర్లు, టైర్లు, ఖాళీ సీసాలలో దోమలు చేరుతాయి కాబట్టి ఇళ్ల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. ఏడిస్ దోమ పగటి పూట కుడుతుందని, దోమ కుట్టడం వల్ల అకస్మాత్తుగా తీవ్రమైన జ్వరం రావడం, తలనొప్పి, కండరాల నొప్పి వస్తుందని తెలిపారు. వ్యాధి సోకిన వారిని దగ్గరలోని ప్రభుత్వ ఆస్పత్రికి తీసుకెళ్లి వైద్యం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం ఉపేంద్ర, ఆశా వర్కర్లు మేరమ్మ, రాజేశ్వరి, సైదమ్మ తదితరులు పాల్గొన్నారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

తిరుమలగిరి : ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని వైద్యాధికారి మల్లెల వందన అన్నారు. జాతీయ డెంగీ నివారణ దినోత్సవం సందర్భంగా తిరుమలగిరిలో వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రామదుర్గారెడ్డి, సీహెచ్ఓ బిచ్చునాయక్, సూపర్‌వైజర్ స్వరూపాకుమారి, లలిత, నర్సింహారెడ్డి, విజయ్‌కుమార్, రమాదేవి పాల్గొన్నారు.

అర్వపల్లి : జాతీయ డెంగీ నివారణ దినోత్సవం సందర్భంగా అర్వపల్లిలో వైద్యసిబ్బంది ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. పరిసరాల, వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని ప్రజలకు సూచించారు. దోమలను నిర్మూలించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ మణిదీప్, సీహెచ్ఓ చరణ్, ఎంఎల్‌హెచ్‌పీలు వాణి, గౌతమి, వర్షిత, హెల్త్‌అసిస్టెంట్‌లు వీరయ్య, శ్రీనివాస్, దుర్గా, సరస్వతి, సైదమ్మ, జ్యోతి, నాగరాణి, శకుంతల, విజయశాంతి, ఉర్మిళ, స్వేత పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

చివ్వెంల : సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మండల వైద్యాధికారి భవాని అన్నారు. గురువారం జాతీయ డెంగీ నివారణ దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఇళ్ల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, వీధుల్లో వర్షపు నీరు నిలువకుంగా చూసుకోవాలని అన్నారు. ప్రతి శుక్రవారం డ్రైడేగా పాటించి ఇంట్లో ఉన్న వాటర్ ట్యాంకును, నీటి తొట్లను శుభ్రం చేసుకోవాలన్నారు. ఇళ్లలోని చిన్న చిన్న కంటైనర్లలో దోమలు వృద్ధి చెంది డెంగీ వైరస్ వ్యాప్తికి కారణమవుతాయని తెలిపారు. వ్యాధిబారిన పడిన వారికి జ్వరం, తలనొప్పి, కండరాలు, కీళ్ల నొప్పులు, వికారం వంటి లక్షణాలు ఉంటాయని.. వైద్యులను సంప్రందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ లిఖిత్, సీహెచ్ఓ యాదగిరి, సూపర్‌వైజర్ శిరోమణి పాల్గొన్నారు.

దోమల పట్ల అప్రమత్తంగా ఉండాలి

పెన్‌పహాడ్ : డెంగీ వ్యాధికి కారణమయ్యే ఏడీస్ దోమ వ్యాప్తి చెందకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని మండల వైద్యాధికారి స్రవంతి అన్నారు. గురువారం అన్నారం బ్రిడ్జి గ్రామంలో డెంగీ ఫీవర్‌పై ప్రజలకు అవగాహన కల్పించారు. జాతీయ డెంగీ నివారణ దినోత్సవం సందర్భంగా గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఈఓలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



సూర్యాపేట : కేసారంలో ర్యాలీ..



చివ్వెంలలో..



పెన్‌పహాడ్ : అన్నారం బ్రిడ్జి గ్రామంలో..

ధాన్యం కొనుగోళ్లు వేగంగా పూర్తిచేయాలి



నిర్వాహకులతో మాట్లాడుతున్న తహసీల్దార్

నూతనకల్ : ధాన్యం కొనుగోళ్లు వేగంగా పూర్తి చేయాలని తహసీల్దార్ ఎం. శ్రీనివాసరావు, డీపీఎం గోవింద్ నిర్వాహకులను కోరారు. గురువారం మాచనపల్లి, తాళ్లసింగారం, వెంకెపల్లి గ్రామాల్లోని కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. మాచనపల్లి, తాళ్లసింగారం, వెంకెపల్లి కేంద్రాలతోపాటు చిల్పకుంట్లలో కాంటాలు కాకపోవడంతో ధాన్యం రాశులు నిల్వ ఉన్నాయని, వర్షాలు పడే సూచనలు ఉన్నందున వెంటనే కాంటాలు వేయించి ధాన్యాన్ని తరలించాలని నిర్వాహకులను ఆదేశించారు. కార్యక్రమంలో ఏపీఎం కర్ణాకర్, నిర్వాహకులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు ఆర్థికసాయం



పెన్‌పహాడ్ : ఆర్థికసాయం అందజేస్తున్న దాతలు



హైదరాబాద్‌లో పూర్వ విద్యార్థులు..

పెన్‌పహాడ్ : మండల పరిధిలోని లింగాల గ్రామానికి చెందిన బుర్రి లింగయ్య అనారోగ్యంతో ఇటీవల మృతి చెందాడు. దీంతో గురువారం బాధిత కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు దొంగరి గోపి రూ. 10వేల ఆర్థికసాయం అందజేశారు. ఈ సందర్భంగా మృతుడి కుటుంబాన్ని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో జూకూరి గాంధీ, లొడంగి లింగయ్య, సైదులు, మామిడి చంద్రం, మేకల సైదులు, యడవెల్లి మనోజ్, చర్, రాజు, రంజిత్, విద్యాసాగర్, శేఖర్ పాల్గొన్నారు.

తిరుమలగిరి : తాటిపాముల గ్రామానికి చెందిన చెవిటి శాంతికుమార్ ఇటీవల ప్రమాదానికి గురై ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. దీంతో అతడికి పదవ తరగతి పూర్వ విద్యార్థులు రూ.25 వేల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో దయాయాదవ్, నరేష్, చరణ్, ఎల్లేష్ పాల్గొన్నారు.

సద్వినియోగం చేసుకోవాలి

కోదాడ : కోదాడ పట్టణంలోని జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో జూన్ 8న నిర్వహించే మెగా లోక్ అదాలత్‌ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని కోదాడ జూనియర్ సివిల్ జడ్జి ఎస్.శ్యాం సుందర్ కోరారు. గురువారం కోర్టు ఆవరణలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రాజీమార్గమే రాజమార్గమని, కోర్టుల చుట్టూ తిరుగుతూ కక్షిదారులు తమ విలువైన సమయాన్ని దుర్వినియోగం చేసుకోవద్దన్నారు. ఆవేశంతో చేసే చిన్నచిన్న పొరపాట్ల వలన కుటుంబ సభ్యులు ఇబ్బందిపడతారని, రాజీ చేసుకోవడానికి ముందుకు రావాలని ఆయన కోరారు. సమావేశంలో సత్యనారాయణ, పి.పి. బొబ్బా కోటిరెడ్డి, న్యాయవాదులు గట్ల కోటేశ్వరరావు, మంద వెంకటేశ్వర్లు, హేమలత, దొడ్డ శ్రీధర్, నాగుల్‌పాష, రంగారావు, సిలివేరు వెంకటేశ్వర్లు, ఉయ్యాల నర్సయ్య, రంజాన్‌పాష, రియాజ్ తదితరులు పాల్గొన్నారు.


గంజాయి మత్తులో యువకుడిపై దాడి

సూర్యాపేట : సూర్యాపేట పట్టణంలో గంజాయి మత్తులో యువకుడిపై దాడి జరిగిన ఘటన గురువారం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. స్థానికులు తెలిపిన ప్రకారం.. సూర్యాపేట పట్టణం భగత్‌సింగ్ నగర్‌కు చెందిన ఆమేర్ నిజామి ఎస్టీ హాస్టల్‌లో నైట్ వాచ్‌మెన్‌గా పనిచేస్తున్నాడు. అతడు మే 13వ తేదీన రాత్రి 11గంటలకు భోజనం చేసి తిరిగి డ్యూటీకి వెళ్తున్న క్రమంలో అంబేద్కర్ నగర్, రామాలయం వద్ద గంజాయి బ్యాచ్ అతడిపై అకారణంగా దాడి చేసింది. దీంతో అతడికి తీవ్ర గాయాలు అయ్యాయి. విషయం తెలుసుకున్న యువకుడి తల్లిదండ్రులు హాస్పిటల్‌లో చేర్చగా వెన్ను పూస విరిగినట్లు తెలిసింది. ఆకతాయిలపై కఠిన చర్యలు తీసుకోవాలని యువకుడి తల్లిదండ్రులు పోలీసులను కోరుతున్నారు.

పలుగ్రామాల్లో మోస్తరు వర్షం



సూర్యాపేటలోని ఓ ప్రాంతంలో కురుస్తున్న వర్షం



కోటపహాడ్‌లో పిడుగుపడి కాలిపోతున్న తాటిచెట్టు

భానుపురి : సూర్యాపేట పట్టణంలో గురువారం సాయంత్రం మోస్తరు వర్షం పడింది. ఉదయం నుంచి ఎండగా.. ఉక్కపోతగా ఉండి సాయంత్రం ఒక్కసారిగా మబ్బులు పట్టాయి. సాయంత్రం 5.30గంటల నుంచి చిరుజల్లులు ప్రారంభమై మోస్తరు వర్షం పడింది. దీంతో పలు లోతట్టు ప్రాంతాలు జలమయం అయ్యాయి. వాతావరణం చల్లబడడంతో జనం ఉపశమనం పొందారు. ఈదురుగాలుల కారణంగా తాళ్లగడ్డలో హోర్డింగ్ కూలిపోయింది.

ఆత్మకూర్ (ఎస్) : ఆత్మకూరు మండలంలో గురువారం సాయంత్రం భారీ వర్షం పడింది. ఉదయం నుంచి ఉక్కపోతగా ఉండి సాయంత్రం వాతావరణం చల్ల బడింది. అనంతరం ఉరుములు, మెరుపులతో పా టు ఈదురుగాలులతో కూడిన వర్షం పడింది. ఈ సమయంలో ఆత్మకూరులోని భీమునికుంట సమీ పంలో, కోటపహాడ్ గ్రామంలోనూ వ్యవసాయ భూముల వద్ద పిడుగులు పడ్డాయి.

ఉరుములు, మెరుపులతో..

అర్వపల్లి : అర్వపల్లితో పాటు మండల వ్యాప్తంగా గురువారం రాత్రి ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం కురిసింది. ఈ వర్షంతో ధాన్యం కొనుగోలు కేంద్రాలు, హైవే రోడ్లపై పోసిన ధాన్యం తడిసింది.

అధ్వానంగా అడివెంల రహదారి

అర్వపల్లి : జాజిరెడ్డిగూడెం మండల పరిధిలోని అడివెంల గ్రామ బీటీరోడ్డు పూర్తిగా దెబ్బతింది. సూర్యాపేట–జనగామ 365బీ హైవే నుంచి గ్రామం వరకు కిలోమీటరున్నర దూరం ఉంటుంది. అయితే రోడ్డుపై పలుచోట్ల బీటీ లేచిపోయి గుంతలేర్పడి ప్రమాదాలు జరుగుతున్నాయి. రోడ్డు పూర్తిగా దెబ్బతినడంతో రాకపోకలకు ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ బీటీ రోడ్డును తొమ్మిదేళ్ల కిందట నిర్మించారు. అయితే అప్పటి నుంచి నిర్వహణ లేకపోవడంతో రోడ్డు పాడయింది. ఈ రోడ్డు బీటీ రెన్యూవల్ చేసి ఇబ్బందులు తీర్చాలని గ్రామస్తులు అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు.



అడివెంల గ్రామ శివారులో దెబ్బతిన్న రోడ్డు



రోడ్డుపై అడుగడుగునా ఏర్పడిన గుంతలు

పురోహితరత్న బిరుదు ప్రదానం



విశ్వ పురోహితరత్న బిరుదు అందుకుంటున్న అబ్బోజు సతీష్‌చార్యులు

ఆత్మకూర్ (ఎస్) : ఆత్మకూరు మండల పరిధిలోని నెమ్మికల్ దండు మైసమ్మ ఆలయ పూజారి అబ్బోజు సతీష్‌చార్యులుకు తెలంగాణ విశ్వకర్మ విశ్వబ్రాహ్మణ సంఘం వారు విశ్వ పురోహితరత్న బిరుదు ప్రకటించారు. బుధవారం హైదరాబాద్‌లోని రవీంద్ర భారతిలో నిర్వహించిన సమావేశంలో సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వేములవాడ మదన్‌మోహన్ ఆచార్యులు, విశ్వజ్యోతిర్లింగ పీఠాధిపతి రామడుగు నర్సింహచార్యుల చేతుల మీదుగా ఆయన ఈ బిరుదు అందుకున్నారు.